# "హైసియా" 16వ వార్షిక అవార్డుల ప్రదానం

హైదరాబాద్, ఫిబ్రవరి 22

ఐటీ, ఐటీ అనుబంధ రంగాలలో సేవలు అందిస్తూ వాణిజ్య పథంలో ముందుకు సాగుతున్న రాష్ట్రానికి చెందిన సంస్థలకు, వ్యక్తులకు 'హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పోర్టర్ అసోసియేషన్' (హైసియా) తన 16వ వార్షిక అవార్డులను శుక్రవారం అందచేసింది. నాటి కార్యక్రమానికి హైసియా అధ్యక్షుడు డాక్టర్ అనిల్ జంపాల అధ్యక్షత వహించగా, నాస్కామ్ అధ్యక్షుడు సోమ్ మిట్టల్, సత్యం కంప్యూటర్ సర్వీసెస్ సీనియర్ ఉపాధ్యక్షుడు ఏ.ఎస్.మూర్తి, రాష్ట్ర ప్రభుత్వ ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ ముఖ్య కార్యదర్శి శైలేంద్రజోషి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. హైసియా చాప్టర్‌ను




హైసియా అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొన్న నాస్కాం అధ్యక్షుడు సోమ్ మిట్టల్

విజయవాడతో పాటు మరికొన్ని రెండవ శ్రేణి నగరాలలో ఏర్పాటు చేస్తున్నట్లు ఈ సందర్భంగా అనిల్ జంపాల తెలిపారు. సేవా విభాగంలో అమెజాన్ డెవలప్‌మెంట్ సెంటర్ ఇండియా, టాన్లా సొల్యూషన్స్, ఏఎండి రీసెర్చ్ డెవలప్‌మెంట్ సెంటర్, బ్రిగేడ్ కార్పొరేషన్, క్యాపిటల్ ఐక్యూ ఇన్‌ఫర్మేషన్ సిస్టమ్స్, ఉత్పాదకత, నూతనత్వంలో విన్నర్ ఎఫిజెంట్ ఇండియా, విన్నర్ వింగ్స్ ఇన్ఫోనెట్, ఎస్‌క్యూఎల్ స్టార్ ఇంటర్నేషనల్, వ్యాల్యూ మైండ్స్, టిసిఎస్, నాణ్యతా, భద్రతా విభాగంలో జెన్ టెక్నాలజీస్. విద్యార్థి విభాగంలో సుధీర్ కావేటి (విఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇన్‌స్టిట్యూట్), వైష్ణవి కావేటి (విద్యాజ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ), ఏఆర్ఎస్ఎస్ రాఘవేంద్ర (సెయింట్ ప్యాట్రిక్ పిజి కాలేజ్), తృతీయ బహుమతులను అందుకున్నారు. రెండవ బహుమతి అందుకున్న వారిలో ఆర్.అభిలాష్, ఆర్.వినోదరెడ్డి, జి.శ్రీకాంత్ (దుండిగల్ ఏరోనాటికల్ ఇంజనీరింగ్), ప్రథమ బహుమతి విజేతలలో టి.భరత్‌శివకుమార్, వి.సంతోష్‌కుమార్, ఎస్.హెచ్.సంతోష్‌కుమార్ (ఎస్ఎల్‌సి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్) ఉన్నారు. పరిశ్రమల సేవా విభాగంలో ఏపిఐఐసికి చెందిన చీఫ్ ఇంజనీర్ పార్థసారథీరావు హైసియా అవార్డును అందుకున్నారు.